## క్లుప్తంగా

### ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్

వైరారూరల్: మండలంలోని కనకగిరి సిరిపురం గ్రామంలో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, సర్పంచ్ సత్యప్రసన్నాంభ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు లాల్ మహ్మద్, ఎంపీటీసీ కృష్ణారావు, నాయకులు వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, కృష్ణరావు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, బాబు, నాగేశ్వరరావు, కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

కారేపల్లి: మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ కారేపల్లి మండలంలో మంగళవారం పర్యటించారు. ఇటీవల చీమలపాడు ఘటనలో కాలు కోల్పోయిన వెంకిట్యాతండా గ్రామానికి చెందిన ఆంగోతు రవికుమార్‌ను పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, సామ్యతండా, పోలంపల్లి, గుంపెళ్లగూడెం, తులిస్యాతండా, వెంకిట్యాతండాల్లో కూడా పలువురిని ఆయన పరామర్శించారు. జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, నాయకులు ఉన్నం వీరేందర్, హన్మకొండ రమేష్, జడల వసంత, గుగులోతు భగవాన్‌లాల్, జడల వెంకటేశ్వర్లు, శివ, గుగులోతు శివ, గౌసుద్దీన్, మురళి, సోమందుల నాగరాజు, కడారి వెంకట్, భూక్యా చందూనాయక్, రాజు, వికాస్ పాల్గొన్నారు.

### మజ్జిగ పంపిణీ


మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో వైరాలో మంగళవారం రోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. లయన్ ఎంజేఎఫ్ డాక్టర్ సత్యనారాయణరెడ్డి దంపతుల సహకారంతో లయన్ డాక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కవిత దంపతులు తమ వైద్యశాల వద్ద ఎండ వేడి నుంచి ఉపశమనం కోసం సుమారు 200 మంది రోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపేందర్‌రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, బద్రీనారాయణ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

### ఆటో కన్సల్టెన్సీ నూతన కార్యవర్గం ఎన్నిక

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టణంలోని ఆటో కన్సల్టెన్సీ (ద్విచక్రవాహన షాపుల యజమానులు) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ కమల్‌పాషా, ఉపాధ్యక్షుడిగా పర్వతనేని లక్ష్మయ్య చౌదరి, సెక్రటరీగా అజార్, కోశాధికారిగా వెల్లంపల్లి రాంబాబు, గౌరవ అధ్యక్షులు దురిశెట్టి శ్రీనివాసరావు, గోదా విష్ణువర్ధన్ రావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రామారావు, రాజేంద్ర, సాయికృష్ణ, మోహన్‌రావు, ధనసాయి, యూనిస్, వినయ్, సాయి పాల్గొన్నారు.

### రేపు శివలింగ విగ్రహ ప్రతిష్ఠ

వైరా: వైరా శివారు గండగలపాడులో గల సాయిబాబా దేవాలయంలో జూన్ 1న శ్రీ షిరిడీ సాయిబాబా గురునాద్, శివ లింగ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రతిష్ఠకు సంబంధించిన వాల్ పోస్టర్లు, పాంప్లెట్లను వారు ఆవిష్కరించారు. ప్రతిష్ఠ అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రవీందర్, భాస్కర్, చింతయ్య భక్తులు పాల్గొన్నారు.

### ఉపాధిహామీ పనులు పరిశీలన

కొణిజర్ల: మండలంలోని ఉప్పలచలక గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను ఆ సంఘం నాయకులు పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎస్) జిల్లా నాయకుడు షేక్ ఖాసీం మాట్లాడుతూ.. ఉపాధి పని ప్రదేశం ప్రమాదకరంగా ఉన్నా ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ.600 వచ్చేలా పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ మండల అధ్యక్షుడు చల్లా ఉపేందర్, అజ్మీరా నందు, హరి, సూర్య, చారి, నందు తదితరులు పాల్గొన్నారు

## రూ.30 కోట్ల నిధులు..

# మున్నేరు పాలు

- పదేళ్లు గడిచినా ఫలితం శూన్యం
- నిరుపయోగంగా మారిన పథకం
- ఇబ్బందులు పడుతున్న రెండు మండలాల ప్రజలు


పండ్రేగుపల్లి వద్ద మున్నేరులో నిలిచిపోయిన ఆనకట్ట నిర్మాణ పనులు

ముదిగొండ: మండలంలోని పండ్రేగుపల్లి-చింతకాని మండలం పందిళ్లపల్లి, రామకృష్ణాపురం, నామవరం గ్రామాల మధ్య ఉన్న మున్నేరులో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2013లో ఆనకట్ట నిర్మాణం చేపట్టారు. ఈ ఆనకట్ట నిర్మాణం చేపడితే రెండు మండలాల ప్రజలకు సాగు, తాగు నీరు పుష్కలంగా అందుతుందని రూ.30 కోట్లతో ఆనకట్ట నిర్మాణ పనులను మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అట్టహాసంగా ప్రారంభించారు. పండ్రేగుపల్లిలోని రైతుల వద్ద నుంచి 11ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేశారు. అనంతరం మున్నేరు నుంచి గ్రామ సమీపంలోకి మట్టితోటి ఎత్తైన కట్టను కూడా నిర్మించారు. ఎమైందో ఎమో కానీ మున్నేరులో ఆనకట్ట పనులు పూర్తి స్థాయిలో చేయకుండా మధ్యలోనే వదిలేశారు. ప్రారంభం నుంచి నత్తనడకన సాగడమే కాకుండా అసంపూర్తిగా పనులు మధ్యలో వదిలేసిన గుత్తేదారులు మళ్లీ తిరిగిచూడలేదు. తూతూ మంత్రంగా పనులు చేసి మధ్యలో వదిలేయడంతో రెండు మండలాల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**పనులను త్వరగా పూర్తి చేయాలి..**

ఆనకట్ట నిర్మాణం పూర్తిఅయితే ఈ రెండు మండలాల్లో దాదాపు 2 వేల ఎకరాలకు సాగు, తాగు నీరు అందుతుందని అంచనాతోనే ఈ పనులు చేపట్టారని, ఇప్పుడు ఆ ఆనకట్ట నిర్మాణ పనులపై అధికారులకు, పాలకులకు శ్రద్ధలేదని రైతులు వాపోతున్నారు. పదేళ్ల నుంచి 25 శాతం పనులు కూడా జరగలేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకులు కన్నెత్తి చూసిన పాపాన లేదని అంటున్నారు. రెండు మండలాల ప్రజలు, రైతులు ఈ ఆనకట్ట నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

**ఇబ్బందుల్లో రెండు మండలాల ప్రజలు..**

ప్రభుత్వం ఆనకట్ట నిర్మాణానికి భూములు కొనుగోలు చేసి పరిహారం అందించారు. ఓ పక్క భూములు కోల్పోయి, మరో పక్క ఉన్న భూముల్లో పంటలు పండక నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఆనకట్ట నిర్మాణం పూర్తైతే రెండు మండలాల ప్రజలకు ఇబ్బందులు తొలిగేవి.. ప్రభుత్వాలు మారుతున్నా మా రైతుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు మధ్యలో పనులు నిలిపి వేయడంతో నష్టపోయిన తమకు నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు. ఇకనైనా నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవతో ప్రజలకు, రైతులకు సాగు, తాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

**రైతులకు ఉపయోగం లేకుండా పోయింది..**



ఆనకట్ట పనులు పూర్తిచేసినట్లయితే రైతులకు ఎంతో మేలు జరిగేది. రెండు మండలాలకు సాగుతాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉండేది. రూ.కోట్లు వెచ్చించి నిర్మించి పనులు ప్రారంభించినా, మధ్యలోనే నిలిచాయి. భూములు కొనుగోలు చేసి రోడ్డువేశారు. పూర్తిగా గ్రామంలోకి రోడ్డు పనులు పూర్తి చేస్తే కొంతైన ఉపయోగం ఉండేది. రైతులకు ఉపయోగం లేకుండా పోయింది.

– ఓబినబోయిన అమరయ్య, సర్పంచ్, పండ్రేగుపల్లి

**ప్రభుత్వం చొరవ తీసుకోవాలి..**



పదేళ్ల నుంచి ముదిగొండ, చింతకాని మండల ప్రజలు ఈ ఆనకట్ట పనులు పూర్తయినట్లేనని అనుకున్నారు. కానీ మధ్యలోనే పనులు వదిలేయడంతో సాగుతాగు నీటి కోసం ఎదురు చూశారు. పథకం నిరుపయోగంగా మారింది. ఆగిన చెక్‌డ్యాం నిర్మాణాలు ఈ ప్రభుత్వంలో పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి.

– పాము శిల్వరాజు, మాజీసర్పంచ్, పండ్రేగుపల్లి

## పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ


పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సొసైటీ చైర్మన్, తదితరులు

తల్లాడ: తల్లాడ సొసైటీ కార్యాలయంలో మంగళవారం పచ్చి రొట్ట విత్తనాలను ఎంపీపీ శ్రీనివాసరావు, తల్లాడ సొసైటీ అధ్యక్షుడు వీరమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆధార్ కార్డ్, పట్టాదారు పాస్ బుక్ తీసుకొని వచ్చి జీలుగులు, పిల్లి పెసలను సబ్సిడీపై తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భద్రరాజు, డి.రాజశేఖర్‌రెడ్డి, సత్యం, గోవింద్ శ్రీనివాసరావు, ఏఓ తాజుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

**కంటి వెలుగు ప్రారంభం..**

మండలంలోని గోపాలపేట గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రత్నమనోహర్, డాక్టర్ గోపి, సూపర్ వైజర్ పెద్ద పుల్లయ్య, గ్రామ కార్యదర్శి పవన్, ఎఎన్ఎం పద్మావతి పాల్గొన్నారు.

**దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి..**

దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుంచి 22 వరకు ఘనంగా నిర్వహించాలని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. కనీ వినీ ఎరుగని రీతిలో దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, వీరమోహన్‌రెడ్డి, డి.వెంకట్‌లాల్, భద్రరాజు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## వాడీవేడిగా సర్వసభ్య సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ కవిత

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన జరిగిన ఈ సభకి మండల స్థాయి అధికారులు రాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపించడంపై జెడ్పీటీసీ కవిత, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బనిగండ్లపాడు పీహెచ్‌సీకి ముగ్గురు డాక్టర్లుండగా ఒక్కరూ కూడా సమావేశానికి రాకుండా మీరెందుకు వచ్చారని హెచ్ఈఓ సదాశివరావుపై జెడ్పీటీసీ శీలం కవిత, మామునూరు సర్పంచ్ మోహన్‌రావులు మండిపడ్డారు. కంటి వెలుగు పరీక్షలు చేసిన రోగులకు సర్ధరీలను ఎందుకు చేయించడం లేదని రాజులదేవరపాడు సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. 3 నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి పీహెచ్‌సీ డాక్టర్, ఐకేపీ ఏపీఎంతో పాటు పలువురు మండలాధికారులు రాకుండా కిందిస్థాయి సిబ్బంది హాజరుకావడంపై ఎంపీపీ శిరీష అసహనం వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారులపై చర్య కోరుతూ నివేదిక పంపిస్తామని, నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓ బి.శ్రీనివాసరావుకు సూచించారు. అంగన్‌వాడీల్లోని సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదించామని, హెల్పర్ల పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ తెలిపారు. పెగళ్లపాడు, మామునూరు గ్రామాల్లో తలెత్తిన విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ తిరుమలాచారి సూచించారు. మిషన్ భగీరథ నీటిని అందించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని పలువురు సర్పంచ్‌లు కోరారు. సమావేశం జరుగుతుండగానే పలువురు సభ్యులు, అధికారులు సమావేశం నంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి.తిరుమలాచారి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్‌రావు, ఎక్సైజ్ ఎస్సై శార్వాణి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం


సత్తుపల్లిరూరల్: ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు అందజేస్తున్న డాక్టర్ మట్టా దయానంద్

ఎర్రుపాలెం/సత్తుపల్లిరూరల్: హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎర్రుపాలెంలోని అయ్యవారిగూడెంలో ఇంటింటికి తిరుగుతూ.. సత్తుపల్లిలోని సదాశివునిపేటలో ఉపాధిహామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ పథకాలపై అవగాహన కల్పించారు. అంతే కాకుండా సుమారు 200 మంది కూలీలకు మెడికల్‌కిట్లు, మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లను డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రతి తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు అందిచడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడే శీలం శ్రీనివాసరెడ్డి, నాయకులు కంచర్ల వెంకటనర్సయ్య, పిల్లి బోస్, బండారు నర్సింహారావు, దుబ్బాక చందు, చిల్లగుళ్ల ఖాసీరామ్, మండపాటి సాంబశివరెడ్డి, సత్యనారాయణ, సింగ్, మట్టా చెన్నారావు, గ్రామస్తులు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు పాదయాత్ర ప్రారంభం


సత్తుపల్లిరూరల్: ప్రచారం చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్, నాయకులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం నారాయణపురంలోని 237, 238 పోలింగ్ బూత్‌ల్లో మండల కాంగ్రెస్ నాయకుడు దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మనవతారాయ్ గడపగడపకు పాదయాత్రను ప్రారంభించారు. మరో రెండురోజుల పాటు గ్రామంలో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఐ.కృష్ణ, యోహాన్, పసల ఏడుకొండలు, షేక్ బాజీ, ప్రసాద్‌యాదవ్, ఎస్‌కే ఖాదర్‌బాబా, భరత్‌కుమార్, పాషా పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీల్లో నారాయణపురం విద్యార్థి


అక్షయ్‌కుమార్

తల్లాడ: మండలంలోని నారాయణపురం లూర్దుమాతా పాఠశాలకు చెందిన సంగసాని అక్షయ్ కుమార్ అండర్–17 జాతీయ స్థాయి వాలీబాల్‌లో టోర్నీలో పాల్గొంటున్నాడు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాలో జరుగుతున్న పోటీల్లో ఆయన రాష్ట్ర జట్టు తరపున ఎంపికయ్యాడు. తొమ్మిదో తరగతి చదువుతున్న అక్షయ్, ఆయన తల్లిదండ్రులు శ్రీనివాస్, హైమావతితో పాటు కోచ్ గోపాల్‌రెడ్డిని పలువురు అభినందించారు.

### మున్సిపల్ కార్మికుడి మృతికి సంతాపం


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, కమిషనర్ వెంకటేశ్వర్లు

వైరా: వైరా మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్మికుడు కోపెల మధు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మున్సిపాలిటీ విద్యుత్ విభాగంలో పని చేస్తున్న మధు మృతి చెందిన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమిషనర్ పితాని వెంకటేశ్వర్లు మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా రావాల్సిన సంక్షేమ పథకాలు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ షేక్ సైదులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

### ఎమ్మెల్యే సంతాపం

పెనుబల్లి : సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మిత్రుడు ఈడ్పుగంటి పూర్ణచందర్ రావు ఆదివారం ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన దుబాయ్‌లో నివాసం ఉంటున్నారు. సోమవారం హైదరాబాద్‌కు పూర్ణచందర్‌రావు మృత దేహాన్ని తీసుకురావడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూర్ణచందర్ రావు మృత దేహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు.

### రైతు వేదికకు కూలర్ అందజేత


రైతు వేదికకు కూలర్ అందజేస్తున్న దృశ్యం

కల్లూరు రూరల్: మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో మంగళవారం రూ.13 వేల విలువ గల కూలర్‌ను మాజీ సర్పంచ్ వల్లపునేని భాస్కర్‌రావు అందించారు. అతని పెద్ద కుమారుడు వల్లపునేని శ్రీనివాసరావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు వితరణగా అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధు, కావ్యా, నరేష్, సర్పంచ్ గొల్లమండల ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు కిషోర్‌రామారావు, ఎఈఓ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### ఐఏఎస్ అధికారి సింధూరి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేసిన రుద్రాక్షపల్లి గ్రామస్తులు

సత్తుపల్లి: సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లికి చెందిన ఐఏఎస్ అధికారి రోహిణి సింధూరి జన్మదిన వేడుకలను మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన దాసరి జయపాల్‌రెడ్డి – శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె, ఐఏఎస్ అధికారి రోహిణి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు వితరణగా అందించడమే కాక టీటీడీ ద్వారా మరో రూ.25 లక్షలు మంజూరుకు కృషి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడమే కాక కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మి, సుజాత, దాసరి ఉష, స్రవంతి, సుధ, దేశిరెడ్డి సీతామహాలక్ష్మి, అనురాధ పాల్గొన్నారు.

### 31న డయల్ యువర్ డీఎం

మధిర: టీఎస్ఆర్టీసీ మధిర డిపోలో ఈ నెల 31న ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ ఎస్ దేవదానం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు 99592 25961 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలు, సూచనలు తెలపాలని కోరారు. ఈ అవకాశాన్ని మధిర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### పోగొట్టుకున్న ఐఫోన్ అందజేత


తిరుపతిరెడ్డికి ఐఫోన్ అందజేస్తున్న ఎస్సై సూరజ్

పెనుబల్లి : మండలంలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల తిరుపతిరెడ్డి రూ.75 వేలు విలువైన ఐఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయమై వీయం బంజర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై సూరజ్ సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ట్రేస్ చేసి మంగళవారం తిరుపతిరెడ్డికి తన ఐఫోన్‌ను అప్పగించారు.

## లే ఔట్లలో తహసీల్దార్ సర్వే


లేఔట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసాద్

కల్లూరు రూరల్: మండలంలోని కొర్లగూడెంలో నిరుపేదలకు గతంలో సేకరించిన భూమిపై తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ మంగళవారం సర్వే నిర్వహించారు. ఆర్ఐలు అన్వర్, స్టాలిన్ సిబ్బంది కలిసి ముందుగా సదరు భూమిపై లేఔట్లు చేసేందుకు సర్వే నిర్వహించారు. సగటున 75గజాల స్థలం పంపిణీ చేసేలా లేఔట్లు కూడా చేశారు. ఎర్రబోయినపల్లిలో కూడా 6ఎకరాల 19కుంటల స్థలం సేకరించారు. ఇక్కడ 240మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా అధికారులు లేఅవుట్లు తయారు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 9న పంపిణీ కార్యక్రమంలో ఇవ్వబడుతుందని తెలిపారు.

## మతోన్మాద బీజేపీని గద్దె దించాలి


మధిర: మాట్లాడుతున్న సాయిబాబా

మధిర/బోనకల్: కేంద్రంలో ఉన్న మతోన్మాద బీజేపీని గద్దె దింపాలని సీఐటీయూ జాతీయ నాయకుడు సాయిబాబా, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి అధ్యక్షతన మంగళవారం మతోన్మాదం కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. బోనకల్‌లోని సీపీఎం కార్యాలయంలో రావినూతల బోనకల్ శాఖ సీపీఎం సమావేశం మందా వీరభద్రం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు కర్షకుల కష్టంతో సృష్టించబడిన సంపదను నేడు కార్పొరేట్ వ్యవస్థలకు బీజేపీ ప్రభుత్వం అప్పగిస్తుందని ఆరోపించారు. పెట్టుబడి దారులకు రాయితీలు ఇస్తూ సామాన్య నిరుపేదలపై పన్నుల భారాన్ని పెంచి జీవనాన్ని నాశనం చేస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి రాకుండా చేయడానికి సీపీఎం లౌకిక వాద శక్తులతో కలిసి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, భవన, మున్సిపల్, ఆఆర్ డబ్ల్యూఎస్ కార్మికులు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు, నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు నాగేశ్వరరావు, పంతు, నరేష్, శ్రీనివాసరావు, విశ్వనాధం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆవిర్భావ వేడుకలు


కొణిజర్ల : పల్లిపాడులో సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న హమాలీలు

సత్తుపల్లిటౌన్/కొణిజర్ల: సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలో సీఐటీయూ నాయకుడు మోరంపూడి పాండు, కొణిజర్లలో సీఐటీయూ సీనియర్ నాయకుడు షేక్ జమాల్ సాహెబ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సర్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు, బాజీ, చంద్రం, బుడే, బాబు, దివాకర్, కిషోర్, సైదా, మీరా, రమేష్, బండ్ల వెంకటి, కృష్ణమూర్తి, నిజామ్, చంటి, నరసింహారావు, వాసు, మాధవరావు పాల్గొన్నారు.

## ఆర్భాటం కోసమే కొనుగోలు కేంద్రాలు


మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

మధిర: తెలంగాణ ప్రభుత్వం ప్రచార ఆర్బాటం కోసమే మధిరలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం కురిసిన అకాల వర్షాలకు మొక్కజొన్నలు తడిసిపోయాయి. ఈ సందర్భంగా పంటలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన మొక్కజొన్నలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు నష్టం కలిగిస్తే రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రమేష్, స్వర్ణాకర్, రాము, రమేష్ పాల్గొన్నారు.

## గిరిజనులకు హక్కు పత్రాలివ్వాలి



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కల్లూరు: బ్రహ్మలకుంట గిరిజనులకు పోడుభూమి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సీపీఎం మండల కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం సీపీఎం మండల కమిటీ నేతలు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డీటీ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. పెనుబల్లి మండలం బ్రహ్మలకుంట గ్రామానికి సంబంధించి అనేక సంవత్సరాల నుంచి గిరిజనులు పోడు చేసుకుంటున్నారన్నారు. ఇటీవల 32 మంది గిరిజనులను గుర్తించి 17 మందిని ఎంపిక చేయడం సరికాదన్నారు. అందరికీ న్యాయం చేయాలని కోరారు. స్పందించిన డీటీ వెంకటేశ్వర్లు.. సమస్యను పై అధికారులకు తెలియజేసి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పెనుబల్లి, కల్లూరు మండల సీపీఎం నాయకులు చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, తన్నీరు కృష్ణార్జునరావులు మాట్లాడుతూ.. పేద గిరిజనులకు హక్కుపత్రాలతో పాటుగా బ్యాంకు వ్యవసాయ రుణ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజనేని మంగమ్మ, బ్రహ్మలకుంట గిరిజనులు రాజనేని పెద్ద రాజ్యం, కృష్ణ, రాజని సరోజిని, సీతామహాలక్ష్మి, లక్ష్మ, వెంకట్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.